STUDIO Roopkala
విజయ
A.S.R. ఆంజనేయులు సమర్పించు
సురేష్ కంబైన్స్
స్త్రీ జన్మ
దర్శకత్వం: K.S. ప్రకాశరావు
నిర్మాత: D. రామానాయుడు

తారాగణం

యన్. టి. రామారావు	అంజలి
కాంతారావు	క్రిష్ణకుమారి
క్రిష్ణ	యల్. విజయలక్ష్మి
పద్మనాభం	గీతాంజలి
రాజబాబు	రాజశ్రీ
ప్రభాకరరెడ్డి	వాణిశ్రీ
రావి కొండలరావు	రమాప్రభ
కె. వి. చలం	విశాల
వల్ల రామమూర్తి	లక్ష్మి
సత్యం	లక్ష్మీకాంతమ్మ
సీతారామ్	పి. విజయలక్ష్మి
అప్పారావు	రాజ్యం
రామచంద్రరావు	అంజని
సురేంద్రనాథ్	వీణావతి
సారధి	రేవతి
గణేష్	మంజుల
పద్మశ్రీ నాగయ్య	శకుంతల

ప్లేబాక్ గాయకులు

ఘంటసాల :: మాధవపెద్ది :: పిఠాపురం

పి.సుశీల :: స్వర్ణలత :: యల్. ఆర్. ఈశ్వరి

నిర్మాత : **డి. రామానాయుడు**

దర్శకత్వం : **కె. యస్. ప్రకాశరావు**

Sri Rama Murty

"స్త్రీ జన్మ"

-: కథాసంగ్రహము :-

శ్రీరాముడు సీతను అనుమానించి అడవికి పంపించాడు. పాంచాలిని నిండు సభలో పరాభవించారు. శకుంతలను దుష్యంతుడు, తిరస్కరించాడు. ఇంద్రునివల్ల అహల్య శాపగ్రస్తురాయిగా మారిపోయింది- ఇవి యుగయుగాల కథలు, తరతరాల కథలు. అనాదినుంచీ ఆడదానికి మగజాతి చేస్తున్న అన్యాయాలు., అంధకాముకుల అత్యాచారాలకు బలియైపోయిన ఆడవారికి, బ్రతికి బాగుపడేదారి లేకుండా, అన్ని ద్వారాలు మూసివేస్తుంది సమాజం. చెదరిపోయిన ఆ స్త్రీ జీవితాలకు చేయూత కావాలి. ఆ పడుచు బ్రతుకులు పరిమళించాలని నవఖాళీ దురంతాల అసాధారణ పరిస్థితులలో, మహాత్మాగాంధీ ప్రబోధించారు. ఆ ఉదాత్త భావన చుట్టూ కూర్చి పేర్చిన కరుణామయిగాథే "స్త్రీ జన్మ" --

మిస్. కళ్యాణి ఏ. ఆర్. కాలేజీలో ఉత్తమ విద్యార్థిని. కాలేజీ సంస్థాపకురాలైన సుశీలాదేవి, జీవితంలో కూడా ఆదర్శ స్త్రీ మూర్తివి కావాలని ఆశీర్వదించి అన్ని బహుమతులు ఆవిడకే ఇచ్చింది -

సుశీలాదేవిగారికి ఇద్దరు తమ్ముళ్లున్నారు. "శేఖర్", పెద్ద పారిశ్రామికవేత్త, సహృదయుడు, ఆదర్శవాది - రెండోవాడు "కిశోర్" కాలేజీలో చదువుతున్నాడు.

శేఖర్ మిత్రుడు మోహన్ పెళ్ళికి ఆహ్వానం వచ్చింది- అతను బయలుదేరాడు. వధువు నిర్మల, కళ్యాణి స్నేహితురాలు కనుక ఆమె పెళ్ళికి వెళ్ళింది- నర్తకి నళిని నాట్యం చూడక తప్పదని, మిత్రులు బలవంతంచేసి శేఖర్‌ను ఆపారు. ఆరాత్రి మత్తుగా అతనిచేత త్రాగించారు- ఆ మధు మైకంలో, శేఖర్ నర్తకిఉన్న బసకు వెళ్ళాడు. కళ్యాణీ, నళిని ఒకే గదిలో పడుకున్నారు. తన రైలుకు వేళ కావడంవల్ల నళిని వెళ్ళిపోయింది- ఉరుములు, మెరుపుల్లో, జడివానలో, మధుమైకంలో నళినీ, నళినీ అంటూ శేఖర్ కళ్యాణిమీద పడ్డాడు. ఆమె కెవ్వున కేక పెట్టింది. నళినిని కాదన్నది- ఆనాటి కటిక చీకటి ఆమె కన్నెతనం అపహరించుకుని అదృశ్యమైంది.

తిరిగివచ్చిన శేఖర్, తాను చేసిన నేరానికి విచారపడ్డాడు. నళిని ఇంటికి వెళ్ళి పరిహారం చెల్లించాడు. మహాపరాధం చేశానని బాధపడే

ఆమనసు నొప్పించరాదని ఆమె స్వీకరించింది- శేఖర్ ఆ విషయం ఆనాటితో మరచిపోయాడు.

విధివంచితురాలైన కళ్యాణి ఇంటికి చేరింది. తాను గర్భవతి నైనానని తెలుసుకుని ఆత్మహత్యకు పూనుకుంది. వారించబోయిన కన్న తండ్రి క్రిందపడి తీవ్రంగా గాయపడ్డాడు- మహాత్ముని ప్రబోధం ఆమెకు తెలియచెప్పి, కళ్యాణిని ఎలాగైనా ఒక ఇంటిదాన్ని చేసేభారం నీదేనని, ఆమె అన్న ఆనంద్‌వద్ద, కళ్యాణివద్ద మాట తీసుకుని మరణించాడు–

కళ్యాణి ఒక మారుమూల ఆసుపత్రిలో కన్నతల్లి అయింది – ఆ శిశువును దేవుని పాదాలవద్ద వదిలిపెట్టి, చెల్లెల్ని ఇల్లు చేర్చాడు ఆనంద్....

విశ్రాంతికోసం బయలుదేరిన సుశీలాదేవికి యాత్రాంతంలో ఆ శిశువు లభించాడు. ఆమె ఇంటికి తీసుకువెళ్ళి 'రాజా' అని నామకరణం చేసి అల్లారు ముద్దుగా పెంచుకుంటోంది. ఒకనాడు సత్యనారాయణ వ్రతానికి వెళ్తే అక్కడి అమ్మలక్కలు, పాపను, సుశీలను గురించి అవమానకరంగా మాట్లాడారు – వారికి గంభీరంగా సమాధానం చెప్పినా, ఇంటికివచ్చి భోరుమంది. శేఖర్‌ను పెళ్ళాడమంది- శేఖర్ ఆమెను దేవతలా పూజించే పిల్లను పెళ్ళాడతానన్నాడు. ఆనందుకు కబురుచేయించి, కళ్యాణిని తమ ఇంటి కోడల్ని చేసుకుంటానంది. ఆనంద్ ఆశ్చర్యానికి మేరలేదు.

కళ్యాణి ఎదురు తిరిగింది. సిగలో ముడిచిన పూలు శివ పూజకు పనికిరావంది. విడాకులు, వితంతు వివాహాలు జరిగే ఈ రోజుల్లో తప్పు లేదని, తండ్రికిచ్చిన మాటకోసం కళ్యాణి పెళ్ళాడక తప్పదని, ఆమెకు బలవంతాన పెళ్లిచేసి కాపురానికి పంపించాడు ఆనంద్.

కళ్యాణి కాపరానికి వచ్చింది. శేఖర్ ఎన్నో కలలు కంటూ, ఆమెకోసం నిరీక్షిస్తున్నాడు, ఆమెకు మల్లెశయ్య ముళ్ళపానుపులా కనిపించింది. కళ్యాణి మూర్ఛపోయింది – కళ్యాణి తన బిడ్డను గుర్తుపట్టింది- యదార్థం సుశీలతో చెప్పింది. ఈ నిజం ఎవరికి చెప్పకు – ఈ రోజు నుంచీ వాడు నాబిడ్డ – నా తమ్ముడిని సుఖపెట్టి నీవు సుఖపడమంది సుశీల. కళ్యాణి ప్రయత్నించిందికాని, కృతకృత్యురాలు కాలేకపోయింది- తనది మలిన శరీరం – సతీధర్మం – మాతృ ధర్మం మధ్య జరిగే సంఘ

Ch. Sri Ramachandra Murty

ట్టనల్లో ఆ మనసు, నలిగిపోతూంది– నాతిగల బ్రహ్మచర్యం – పసిబిడ్డపై ఆమెకుగల పామరత్వం మధ్య, శేఖర్ సహనంకూడ దినదినానికీ, క్షీణించి పోతూంది.

లెక్కల ప్రొఫెసర్, పరబ్రహ్మంకూతురు విజీకి శేఖర్ తమ్ముడు కిశోర్‌కు, కాలేజీలో చెంపదెబ్బతో ప్రారంభమైన ప్రేమఘట్టం, 'డిబేట్' లో పంతాలై "ఫుట్‌బాల్" పంధాలుగామారి, "పిక్‌నిక్" లో రసకందాయంలో పడింది. ఈ వార్త ప్రస్తావించ వచ్చిన మధుమూర్తిని, పరబ్రహ్మం నానామాటలని, మధుమూర్తికి సుశీలకూ సంబంధాలు కట్టాడు– శేఖర్‌కు జాబు వ్రాశాడు. కూతుర్ని నిగ్గదీసి, శేఖర్ వంశాన్ని నిందించాడు. తమ ప్రణయాన్ని తండ్రివద్ద చెప్పినందుకు, కిశోర్ ఆమెపై కోపించాడు. విజ్జి అపార్థం చేసుకుని పోట్లాడిపోయింది. కిశోర్ త్రాగి ఇంటికి వచ్చాడు. జాబువల్ల తెలిసిన వివరాలతో, మనసు విరిగిన శేఖర్, కిశోర్‌ను కొట్టాడు. అందరినీ తిట్టాడు, బాబును విసిరివేశాడు. పసివాడు ప్రమాదంలో పడుతున్నాడని, ఆ రాత్రి సుశీల బాబును, మధుమూర్తికి అప్పగించి రావడానికి వెళ్ళింది. కల్యాణికి బాబు, వదినగారు కనపడలేదు. శేఖర్ ఆమె మధుమూర్తి ఇంటివద్ద వుండగా చూశాడు. అపనింద అతనికి నిజమనిపించింది: అక్కను నానా మాటలంటూఉండగా వచ్చిన సుశీల, తమ్ముడే అనుమానించిన తరువాత జీవించడం అనవసరమని నీళ్ళల్లోకి దూకింది. ఆమె చావుబ్రతుకుల్లో, ఆసుపత్రిలో వుందని మధుమూర్తి వచ్చిచెప్పాడు. శేఖర్–మధుమూర్తిని, సుశీలను కలిపి నిందించాడు. కళ్యాణి భరించలేక ఆ బిడ్డ తనబిడ్డని – సుశీల దేవతని, శేఖర్ వద్దన్నావినకుండా ఆసుపత్రికి బయలుదేరింది. కళ్యాణి పెళ్ళికాకముందే, తల్లి అయిందని విన్న శేఖర్ ఖంగారై, క్రోధంతో, తుపాకీ తీసుకొని బయలుదేరాడు.

సుశీల ఏమైంది? కళ్యాణి కాపురం ఏమైంది? విజీ కిశోర్‌ల ప్రణయం ఎలా ముగిసింది– అన్నాలు తెచ్చే సుబ్బి సుజాతైన వివరాలు, డ్రయివర్ శ్రీధర్‌కి, ఆమెకు జరిగిన ప్రణయ కలాపాలు వెండితెరపై చూడండి.

....0o0....

పాటలు

పాట నెం. 1

రచన: డా॥ సి. నారాయణరెడ్డి పాడినవారు: పి. సుశీల

ఏదో ఏదో ఏదో ఏదో ఔతున్నది
ఇదే ఇదే ఇదే ఇదే బాగున్నది
దోర వయసు పొంగి పొంగి దూకుతున్నది

కరగే వెన్నెల కవ్విస్తున్నది
కదిలే గాలిలో కైపేదో వున్నది
తీయని కౌగిలి పూవుల పందిరి
పైయంటే సైయన్నవి ॥ ॥ఏదో॥

పందెం వేసే అందాలున్నవి
షుందుకు లాగే బంధాలున్నవి
గుబ గుబలాడే కోరికలేవో
కో అంటే కో అన్నవి ॥ఏదో॥

పాట నెం 2

రచన: ఆచార్య ఆత్రేయ పాడినవారు: ఘంటసాల

ఎన్ని పూవు లిలా నలిగిపోయినవో
ఎన్ని బ్రతుకులిలా చెదరి రాలినవో

మగజాతికి నువు బలిపశువమ్మా
నీ సొగసూ వయసే నీకు పగమ్మా
స్త్రీ ప్రకృతే నీ పాలిట శాపం
ఈ స్త్రీజన్మే నువు చేసిన నేరం

అందం నీవే అంటారు
ఆనందానికి నెలవంటారు
ఆ రెంటిని పొందీ నిన్నాఖరుకు
అపవిత్రవని వెలివేస్తారు ॥మగజాతి॥

అరిటాకవమ్మా ఆడజన్మము
ముళ్ళకంచె యీ మూఢ సంఘము
ముళ్ళపైన్నడూ దండన లేదూ
చిరిగిన ఆకు విస్తరికాదు ॥మగజాతి॥

పాట నెం. 3

రచన : కొనరాజు పాడినవారు : మాధవపెద్ది అండ్ స్వర్ణలత

కీచక : వెడలె సింహబలుడు
అరివీర భయంకరుడు
మచ్చకంటులెల్ల పొగిడి
మెచ్చెడు నవమన్మధుడు

సైరంధ్రి : రమణీ సైరంధ్రీ వచ్చెను
మధిరమ్ము తేవగ
రాజావీధికి వచ్చెను
కాళియందియలు ఘల్లని మ్రోయ
కన్నుల మిలమిల కాంతులు మెరయ
చూపులే మరుని తూపులౌచు
తన రూపు జూచి జనులౌరా
భళా యన___ ॥రమణీ॥

కీచక : వగలాడి నీ మోము సొగసు చూడని
కన్నులుండిన ఫలమేమిటే
ఓ చెలియా — ఉండిన ఫలమేమిటే

సైరంధ్రి : అయ్యో య్యో య్యో య్యో ....

కీచక : అహో యింపుగ నిను కౌగలింపని
కరములు చేసెడి పని ఏమిటే

సైరంధ్రి : త్రిజగమ్ము లెత్తి వచ్చిన
భుజ బలమున ఉక్కడించు పోటరులగు

దిగ్విజయ ధనులు పతులేవురు
అజేయులు నిన్ను బట్టి హతము జేసెదరూ
ఆ గంధర్వులు ప్రతిన తీర్చెదరూ
రాచవీధిన బోవు రమణుల
వేచుటకు తరి వేచియుందువు
నీచుడా నీ శిరము నిపుడే
చెక్కలుగ ముక్కలుగ జేసి
రూపు మాపెదరూ ....

కీచక : పతులేవురు గలరని ఓ అతివా గొప్పగ వచింతువు
ఆపుము యిక నీ వాక్చాతుర్యము
ఉద్ధతిమై గంధర్వ పతులా
రెక్క లూడ్చెదనూ
ఈ సింహబలునీ దిటవూ చూపెదనూ
ఒక్క సతికీ లోకమందున
ఒక్కడే పతి యనగ విందుము
ఇదెక్కడి విచిత్రమ్ము చెప్పుకొనంగ
సిగ్గెటు లేకపోయె – చాలు పో పో వె
నీవానిగ నన్నేలుకోవే

సైరంధ్రి : చాలు పో పో రా

కీచక : నన్నేలుకోవే

పాట నెం. 4

కిశోర్ - విజ్జీ డ్యూయెట్

రచన : ఆరుద్ర పాడినవారు : ఘంటసాల అండ్ పి. సుశీల

కిశోర్ : హల్లో అన్నదీ మనసూ
విజ్జీ : చలో అన్నదీ సొగసూ
కిశోర్ : సరే నన్నదీ

విజ్జీ : సై అన్నదీ
ఇద్దరు : హుషారైన వయసూ
కిశోర్ : ఉక్కిరి బిక్కిరి చేస్తానంది
ఒంపులు తిరిగే పొంకం
విజ్జీ : కం .... కం
కిశోర్ : చక్కలిగింతలు పెడతానంది
పెంకితనాల బింకం
ఓయ్.... ఓర్వని లోకం పగ్గాలేస్తే
తెంచమన్నదీ ఆవేశం ! ॥హలో॥
కిశోర్ : జీవితమంతా సెలవు
విజ్జీ : లవ్ లవ్
కిశోర్ : ప్రేమించడమే చదువు
కిశోర్ : హాయ్! చిలిపి చూపులో భావం
విజ్జీ : చదవక వచ్చే పాఠం
ఇద్దరు : హూయ్ జిలిబిలి కోరిక
పరీక్ష పెడితే
జై హిందన్నది ఆనందం
హాయ్, హాయ్, హాయ్

పాట నెం. 5

రచన : సముద్రాల (జూనియర్)

పాడినవారు : పిఠాపురం అండ్ ఎస్. ఆర్. ఈశ్వరి

సలీమ్ : బాసందీ నదీ తీరాన
రసగుల్లా కిల్లాలోన
మైసూర్ పాక్ పందిరిలో
నీకు నిఖా చేస్తానే

రాణీ! డైమన్ రాణీ
నువ్వు నా చిక్కేన్ బిరియానీ

అనార్కలి: రాజా! ఇస్పేట్ రాజా
నువు నా ఇత్తడి మర కూజా

సలీమ్: చక్కెరకేళీ అనార్కలీ
మా బాబున్నాడే పెద్దపులీ
మారో గోలీ అన్నాడా
మన మొహబ్బత్ ఖాళీ ఎలా చెలీ

అనార్కలి: భయపడతావేం డేమ్ సిల్లీ
మీ బాబైతేనేం పెద్దపులీ
చేస్తాం దానిని చెవుల పిల్లీ
మనం సాగిద్దామోయ్ ఫామిలీ

సలీమ్: హోయ్ హోయ్ హోయ్

అనార్కలి: లవ్ పరీక్షలో సున్నా రానీ
సలీం డోన్ టు బి సారీ
సినీ జగత్తుకే లభిస్తుంది
చక్కని స్టోరీ స్టోరీ స్టోరీ
నిన్ను ప్లాస్టిక్ గాజు చేసి వేసుకోనా
ఫేస్ పౌడరుగా జేసి పూసుకోనా
కూలింగ్ గ్లాసల్లే కళ్ళకి పెట్టుకోనా
నైలాన్ చీరల్లే ఉతకేసి కట్టుకోనా

సలీమ్: ఓ! అనార్కలీ! మనల్ని బ్రతకనీయదీ సొసైటీ

అనార్కలి: జానేదో—మనం చచ్చాక ఇస్తుందిలే
పబ్లిసిటీ .... పబ్లిసిటీ .... పబ్లిసిటీ

సలీమ్: అపాపు — గుండెదడ వస్తోంది కట్టిపెట్టు
చార్మినార్ సిగరెట్టు

రానీ ఒక పాకెట్టు
లేదంటే మన లవ్వు కట్టు

అనార్కలి: ఎందుకిటు మార్చావు నీ రూటు
నా ప్రేమ ఇనప్పెట్టె
నీ చేతిలోన పెట్టా
ఏమౌనో ఇక మీద ఫేటు ॥రాణీ డైమన్॥

పాట నెం. 6

రచన: ఆచార్య ఆత్రేయ పాడినవారు: పి. సుశీల

చేయని నోమై అడగని వరమై
చిక్కిన తండ్రి లాలి
చక్కని తండ్రీ లాలీ

చల్లని నగవుల జాబిలి మొగమున
నల్లని నీడలు పరచినవాడు
అన్నెం పున్నెం ఎరగని నిన్నే
అన్యాయానికి గురిచేశాడు

కడుపున పుట్టిన కసుకందులపై
మృగములకైనా మమతలు తప్పవు
పాలు విడువని పాపని విడిచిన
కన్నతల్లిది కడుపా—చెరువా!

పాట నెం. 7

రచన: సముద్రాల (జూనియర్)

పాడినవారు: ఘంటసాల అండ్ పి. సుశీల బృందం

అమ్మాయిలు : ఈనాటి కుర్రకారు చూస్తే ఒకే చిరాకె
తోకొకటి లేదుగాని అసలైన కోతిమూకె

కిశోర్ : యహూఁ యహూఁ
ఈనాటి ఆడవారు మాకూ ఒకే చిరాకె
ఇవికూడ కోతిమూకే కాని తలమీద ఉంది తోక

అమ్మాయిలు : అ బ్బ బ్బ బ్బ అబ్బాయిలూ

కిశోర్ : అమ్మమ్మమ్మ అమ్మాయిలూ

అమ్మాయిలు : కాస్తారు రాకపోక వస్తారు ఇంటిదాకా
వెను తిరిగి చూసినాక అయ్యవారు ఒట్టిమేక

కిశోర్ : వాలుచూపు చూస్తారు, ఒళ్ళు విరుచుకుంటారు
చూపు కలపగానే కస్సు బుస్సుమంటారు

అమ్మాయిలు : పళ్ళుకొరికి కళ్ళురిమి చూడు హై
పక్కగొందికే పరారు ॥ఈనాటి॥

అమ్మాయిలు : వెనకాల వాగుతారు వింటుంటె ఎంత జోరు
మనమెళ్ళి పలకరిస్తే ఖంగారు బంద్ నోరు

అబ్బాయి : వింత డ్రస్సులేస్తారు కన్ను చెదర గొడతారు
చెంగుపట్టుకుంటే బేరు బేరు మంటారు

అమ్మాయిలు : రోజు రోజుకొక వింత పోజు మీ
మగ గుంపుకే రివాజు

కిశోర్ : మీరు ఓర చూపు చూస్తే ఒప్పా?

అమ్మాయిలు : ఒప్పే !!

కిశోర్ : మేం పళ్ళికిలిస్తే తప్పా?

అమ్మాయిలు : తప్పే

కిశోర్ : పైట జారవేస్తే !!

అమ్మాయిలు : మా యిష్టం

కిశోర్ : మేం పక్కకు వస్తే

అమ్మాయిలు : మీకే నష్టం
నష్టమంటు కష్టమంటు
తప్పులంటు ఒప్పులంటు
ఎంచుకుంటు కూరుచుండే ముప్పు గాన
మీరు మేము రాజీ పడదామా
ఓ........ ఓ........ ఓ....... ఓ........

పాట నెం. 8

శేఖర్ — కళ్యాణి డ్యూయెట్

రచన : దాశరథి పాడినవారు : ఘంటసాల అండ్ సుశీల

కళ్యాణి : ఎడారిలో పూలు పూచె ఎందుకనీ
మనసులోన తలపు మెరిసె అందుకనీ
శేఖర్ : మూగవీణ పాటపాడె ఎందుకనీ....హోయ్
చెలిమదిలో వలపు మొలిచె అందుకనీ.... ॥ఎడా॥

శేఖర్ : కురులలోని పూలమాల కోరేను నన్నే
పెదవిలోని మధువులన్ని చేరేను నన్నే
కళ్యాణి : కోటి కోటి దీపాలు ఆటాడు వేళ
కోరికొకటి నన్నిపుడు వేటాడు నేల
శేఖర్ : ఎందుకనో
కళ్యాణి : అందుకనే ॥ఎడా॥
శేఖర్ : సిగ్గుతెరలు దాగియున్న ఆ కోరికేదో
బుగ్గమీద రాసి చూపి ఊరించరాదా !
కళ్యాణి : దాచుకున్న సిగ్గులన్ని నీవాయె నేడే
తెరలు తొలగి మనసు కలసి ఆడేను నేడే
శేఖర్ : ఎందుకనో
కళ్యాణి : అందుకనే ॥ఎడారి॥


పాట నెం. 9

రచన : ఆచార్య ఆత్రేయ పాడినవారు : ఘంటసాల

సాకీ : తల్లీ
ఇది తర తరాల కథ చెల్లీ !
ఇలాగే జరుగుతున్నది మళ్ళీ మళ్ళీ

పల్లవి : మగజాతికి నువ్వు బలిపశువమ్మా – నీ
మనుగడ ఆరని కన్నీరమ్మా
మాతృత్వం నీపాలిట శాపం – ఈ
స్త్రీ జన్మే నువు చేసిన నేరం

చరణం : లోకుల నిందలు ఓర్చిన తల్లీ – నిను
నీ నెత్తురు నిందించినదీ
సహనం కూడా సహించరానిదీ
నీ మరణమే దీన్ని మాపేది



సాంకేతిక నిపుణులు

కథాకదనం	: కె. యస్. ప్రకాశరావు
మాటలు	: సముద్రాల జూనియర్
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ	: కీర్తిశేషులు శ్రీ సి. నాగేశ్వరరావు
కెమేరా	: వెంకటరత్నం
పాటలు	: ఆత్రేయ, ఆరుద్ర, సి. నారాయణ రెడ్డి, దాశరథి, సముద్రాల (జూ), కొసరాజు.
సంగీతం	: ఘంటసాల
ఎడిటింగ్	: మార్తాండ్
సాంగ్స్ రికార్డింగ్	: స్వామినాథన్ (విజయ గార్డెన్)
సౌండ్	: హరనాథ్
కళ	: రాజేంద్రకుమార్
స్టిల్సు	: చిట్టిబాబు
మేకప్	: పోతరాజు, పీతాంబరం, వీరరాజు, సుబ్రమణ్యం, క్రిష్ణ, శ్రీనివాసన్.
దుస్తులు	: బి. నారాయణమూర్తి
డాన్సు	: కె. యస్. రెడ్డి
సీనిక్ ఎఫెక్ట్సు	: జయరామరెడ్డి
పబ్లిసిటీ	: విజయ పబ్లిసిటీస్ (విజయవాడ)
ప్రొడక్షన్ మానేజర్	: యన్. వి. క్రిష్ణ
సహకార దర్శకులు	: జి. వి. ఆర్. శేషగిరిరావు అండ్ కె. రాఘవేంద్రరావు, బి. ఎ.,

సహాయకులు

ఎడిటింగ్	: నాగేశ్వరరావు
కెమేరా	: క్రిష్ణ
మ్యూజిక్	: రాఘవులు, సంగీతరావు
దుస్తులు	: క్రిష్ణ, చక్రధరరావు

శ్రీ గాయత్రీ ప్రెస్, విజయవాడ-3. ఫోన్. నెం. 7064.



ఆంధ్ర, సీడెడ్ :

విజయ రిలీజ్

నైజాం :

వాణీ రిలీజ్